పూలే జీవితం అనుసరణీయం

భూపాలపల్లి రూరల్: సావిత్రిబాయి పూలే జీవితం అనుసరణీయమని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకుని పలు సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గం రాధ, జిల్లా అధ్యక్షుడు అంతర్గాం రాజమౌళి, నాయకులు చల్లూరి మధు, బౌతు రమేష్, జాడి సరేష్, దుర్గం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మహదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 126వ వర్ధంతిని నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ నివాళులర్పించారు. అలాగే సావిత్రిబాయి పూలే జీవితం అనుసరణీయమని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సౌభాగ్య, మండల అధ్యక్షుడు అమాద్ ఖాన్, జిల్లా కన్వీనర్ ఆమీన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల లచ్చయ్య, ఐసీడీఏ సూపర్‌వైజర్ శోభ, మంథని రవితేజ, మోతే సాంబయ్య, కేదారి ప్రవీణ్, కొలుగూరి శ్రీకాంత్, నల్లబూగ నాగరాజు, భాగ్యలక్ష్మి, శివరాణి, కాంగ్రెస్ నాయకులు చేకుర్తి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతకాని సంఘం నాయకులు

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి జిల్లా అధ్యక్షుడు మంగళపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ జోరుక సదయ్య హాజరై మాట్లాడారు. విద్య ద్వారానే సమాజం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి రామస్వామి, దేవూనూరి కుమార్, చంద్రబోస్, సర్వర్, భద్రయ్య, సాంబయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్‌లో..



మొగుళ్లపల్లిలో..

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి

మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్ది లింగమూర్తి అన్నారు. కొయ్యూరులో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని లింగమూర్తి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్న వారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత, కార్యదర్శి ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెగడపల్లి, యామన్‌పల్లి గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైద్యశిబిరంలో 243 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా 48 మందికి అద్దాలు పంపిణీ చేశారు. 39 మందికి సర్జరీ కోసం రిఫర్ చేశారు. 186 మందికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బండి శ్రీనివాస్, మమత, వైద్యసిబ్బంది ఉన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

మహిళలకు సన్మానం

మొగుళ్లపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో ఎస్‌జీటీయూ (సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం) మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు శాగంటి శ్రీనివాస్ అధ్యక్షతన మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వేల్పుల ప్రభాకర్ హాజరై మాట్లాడారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సామల రమేష్, వైద్యనరసింహస్వామి, ఎస్‌జీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ విజేందర్, ఉపాధ్యాయులు రాజు, రవీందర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

జాగృతి కళాజాతాను ఆదరించాలి

ములుగు: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు జిల్లాలో చేపడుతున్న జాగృతి కళాజాతా కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పోరిక రవీందర్ కోరారు. ఈ మేరకు ములుగు మండలంలోని గట్టమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసిన అనంతరం డప్పుకొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటుపై చైతన్యం, ప్లాస్టిక్ నిర్మూలన, అసంక్రమిత వ్యాధులు, బాల్యవివాహాలు, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఆయన వెంట పోరిక శ్యామెల్‌నాయక్, వనమాల, సరిత, రంజిత్, అర్జున్, రాజేందర్, చిరంజీవి, అరుణ్, శివకుమార్, తదితరులు ఉన్నారు.



కళాజాతాను ప్రారంభిస్తున్న రవీందర్

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా రాజు



మంగపేట: మండలంలోని తిమ్మంపేటకు చెందిన లొంక రాజును బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపుడి భాస్కర్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడికి, ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

ములుగు రూరల్: విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు చుంచు రమేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మల్లంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను, స్పోర్ట్ కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. అనంతరం హెచ్ఎం తిరుపతి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. పాఠశాలకు స్పోర్ట్ కిట్‌లు, పరీక్ష ప్యాడ్‌లు అందించినందుకు ఆయన లయన్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి మెరుగు రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు

ఏటూరునాగారం: ఇంటిలోని ఆడ పిల్లలు చదువుకుంటే ఆ ఇంటికే వెలుగు వస్తుందని సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జరిగిన పదో తరగతి వీడ్కోలు సమావేశానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆట పాటలతో అలరించారు. ఆడపిల్లలు చదువుకుంటే ఆ కుటుంబం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. పెనక అనసూర్య 39 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జామెంటరీ బాక్స్‌లను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే డాక్టర్ వరప్రసాద్ 20, డీఆర్‌ఓ నరేందర్ 10 కరాటే డ్రెస్‌లను అందజేశారు. కేజీబీవీ పాఠశాలకు వచ్చే రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టార్ అబ్బు, కేజీబీవీ ఎస్‌ఓ పీవై లక్ష్మి, ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న సర్పంచ్ రామ్మూర్తి

చదువుపై దృష్టి సారించాలి

చదువుతున్న విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కస్తూర్బాగాంధీ స్పెషల్ ఆఫీసర్ పీవై లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మహిళా సాధికారత (ఎంపవర్‌మెంట్)పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థుల చైల్డ్ గర్ల్ ఎంపవర్‌మెంట్ క్లబ్ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రమాదేవి, శ్రీదేవి, స్వరూప, రమాదేవి, విజయ, హరిత, వరలక్ష్మి, అక్తరున్నీసా, ప్రశాంతి, లత, స్వరూపరాణి పాల్గొన్నారు.



ములుగు రూరల్‌లో..

బెంచీలు అందజేత

వెంకటాపురం(ఎం): మండలంలోని నారాయణపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు టెక్ వేవ్ కంపెనీ వారు 40 డెస్క్ బెంచీలు, క్రీడా వస్తువులు వితరణ చేయడం హర్షణీయమని సర్పంచ్ మేకల మహేందర్ అన్నారు. టెక్ వేవ్ కంపెనీ అధినేత గుమ్మాడపు దామోదర్ రావు, వనజ సహాయ సహకారాలతో టెక్ వేవ్ బృందం శుక్రవారం రూ. 1.85 లక్షల విలువ గల 40 డెస్క్ బెంచీలు, క్రీడా వస్తువులు అందించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. డెస్క్ బెంచీలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయురాలు కారు రేణుక పేర్కొన్నారు. కార్యక్రమంలో టెక్ వేవ్ కంపెనీ బృందం బోల్నేని విష్ణు వర్ధన్, శ్రీకొండ రవికుమార్, క్రోవి అంజనీ కుమార్, ఖాదరి ఉపేందర్, సంపత్, ఉపాధ్యాయులు ఆదిమూల వెంకటేష్, తీగల శ్రీధర్ రెడ్డి, అంతటి వెంకటేశ్వర్లు, పోతు రాజశేఖర్ పాల్గొన్నారు.



క్రీడా వస్తువులను అందజేస్తున్న ప్రతినిధులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

మంగపేట: మండల కేంద్రంలోని కస్తూరిబాయి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రాజుపేటకు చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎడ్లపెల్లి నర్సింహారావు దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, నాయకులు మల్లిఖంటి శంకర్, చిట్టిమళ్ల సమ్మయ్య, శ్రీహరి, నాయకులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్హర్: మండలంలోని తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, వల్లెకుంట, రుద్రారం, నాచారం సబ్‌స్టేషన్ల పరిధిలో గ్రామాల్లో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సంపత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌ల్లో మరమ్మతు కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

తాడిచర్ల కార్యదర్శిగా మల్లికార్జున్

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల నూతన పంచాయతీ కార్యదర్శిగా సీహెచ్ మల్లికార్జున్‌ను జిల్లా అధికారులు నియమించారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శంకరయ్యను కాటారం మండలంలో ధన్వాడ గ్రామానికి బదిలీ చేయగా కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామానికి చెందిన కార్యదర్శి మల్లికార్జున్‌ను తాడిచర్ల గ్రామానికి కేటాయించారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

పరామర్శ

చిట్యాల: మండలంలోని జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తండ్రి పుట్టపాక రాజయ్య (68) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ జంబుల తిరుపతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు ఎరుకోండ రాజేందర్, మెరుగు సంపత్, మండల నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, పాండ్రాల స్వామి, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, కట్టికోళ్ల రాజు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

వృద్ధురాలికి చేయూత



టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి గ్రామానికి చెందిన బరిగెల సారమ్మ అనే వృద్ధురాలు తన కుటుంబ సభ్యులైన ఇద్దరు దివ్యాంగులను ఆర్థిక ఇబ్బందులతో పోషిస్తుందనే విషయం తెలుసుకున్న స్నేహయూత్ సభ్యులు శుక్రవారం 50 కిలోల బియ్యంతో పాటు, నిత్యావసర సరుకులను అందించారు. స్నేహయూత్ అధ్యక్షులు నామాల వినయ్, ఆవుల రాజు, పకిడె నవీన్, రగుసాల శ్రీకాంత్, లింగంపల్లి యువరాజు, బైకాని కార్తీక్, జూపాక అశోక్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉర్సు షరీఫ్ ఉత్సవాలు



ఏటూరునాగారం: కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి గ్రామంలో శుక్రవారం 150వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హజ్రత్‌సయ్యద్ మొహమ్మద్ షావలి రహ్మతుల్లాహి అలైహి సందల్ (గంధం) ఊరేగించారు. దర్గాలోని ఛాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి నజీరొద్దీన్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల విచారణ



విచారణ చేస్తున్న రెవెన్యూ అధికారులు

మంగపేట: మండలంలోని పూరేడుపల్లిలో పోడు భూముల లబ్ధిదారుల గుర్తింపులో ఎస్టీ కోయ కులానికి చెందిన కొందరికి అన్యాయం జరిగిందని వచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు బహిరంగ విచారణ చేశారు. ఎస్టీ కోయ కులానికి చెందిన 17 మందికి గ్రామ సభలో పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు తమ పేర్లు సిఫారసు చేయలేదని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ విచారణలో ఎస్టీ కోయ అంటున్న పోడు దారులు ఈ ప్రాంతానికి చెందిన వారు కాదని, 30 ఏళ్ల క్రితం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చినట్లు విచారణలో వెల్లడైందన్నారు. విచారణలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్, ఆర్ఐ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

చిట్యాల: ప్రతి వినియోగదారుడు తమ హక్కులపై అవగాహన ఉండాలని తహసీల్దార్ సమ్మయ్య అన్నారు. అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల ఉత్సవాలను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల హక్కుల ఉత్సవాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ పరంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ రాజు, వినియోగదారుల మండలి జాతీయ కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లా రాజేందర్, భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షురాలు మేడిపల్లి సావిత్రి ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సివిల్ సప్లయీస్ గోదాం ఇన్‌చార్జ్ గంగాధర రాజు, మేడిపల్లి సావిత్రి పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

మణికంఠ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన

ములుగు రూరల్(గోవిందారవుపేట): గోవిందరావుపేట మండలకేంద్రంలో శ్రీ గిరి మణికంఠ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ సకల జనులు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఆలయాన్ని నిర్మించిన డాక్టర్ పీ. ఎం. కె గాంధీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రహదారిపై ఉన్న ఆలయం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ప్రభాకర్, కణతల నాగేందర్, పాలడుగు వెంకటక్రిష్ణ, సర్పంచ్ లక్ష్మీ-జోగనాయక్, పార్వతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కేంద్రం నిర్లక్ష్యం వీడాలి

- వాజేడుకు చేరిన సంగ్రామ యాత్ర

వాజేడు: ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం వీడాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ చేపట్టిన మాదిగల సంగ్రామ పాదయాత్ర గోదావరి బ్రిడ్జి మీదుగా వాజేడుకు చేరింది. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వావిలాల స్వామి, సీనియర్ నాయకులు సాంబశివరావు స్వాగతం పలికారు. మండల పరిధిలోని జగన్నాథపురం, మండపాక, పూసూరు, ఏడ్జర్లపల్లి గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బుర్రి సతీష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల విషయంలో కేంద్రం చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు జరుగుతున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర ఏప్రిల్ 4న హైదరాబాద్‌కు చేరుతుందని, అదేరోజు రాజధాని దిగ్బంధానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ, ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు వాసంపల్లి నర్సింహారావు, మంగపేట మండల ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల సురేష్, వాసంపల్లి ఈశ్వర్, వాసంపల్లి సతీష్, విజయ్, చిలువెలి రమేష్ ఉన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఒక రోజు టీచర్లు, డీఈఓ, ఇతర సెక్టార్ అధికారులుగా విద్యార్థులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. పదో తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో వారి ఇష్టాలను, భవిష్యత్ ఏమవుతామని ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీరన్న ఆలయంలో పూజలు



ద్వార పూజలో పాల్గొన్న మహిళలు

ములుగు రూరల్: మండలంలోని అబ్బాపూర్‌లో గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరన్న స్వామి ఆలయంలో ద్వార పూజ కార్యక్రమాన్ని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం సర్పంచ్ గండి కల్పన -మాజీ ఎంపీటీసీ గండి కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటర్‌ను ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు రాజకొమురయ్య, కొమురయ్య, సాంబయ్య, భిక్షపతి, రాజమౌళి, చేరాలు, ప్రభాకర్, అరుణ, మల్లక్క, భద్రక్క, స్రవంతి, రాధ, సరోజన, సుమలత, సరిత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

రేపు మహిళా దినోత్సవ వేడుకలు

ములుగు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న కార్యక్రమానికి మహిళా ప్రజాప్రతినిధులు, ఆయా రంగాల్లో రాణిస్తున్న వారు, అధికా రులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ట్రస్ట్ చైర్మన్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ కోరారు.